26-02-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇక్కడ టీచర్ విదేహీ, అందుకే స్మృతి చేసేందుకు కష్టపడాలి, స్మృతి చేస్తూ-చేస్తూ ఎప్పుడైతే పరీక్ష పూర్తవుతుందో అప్పుడు ఇక ఇంటికి వెళ్ళిపోతారు"

ప్రశ్న:- పిల్లలు స్మృతిలో ఉండేందుకు కృషి చేయాలి, ఏ మోసములోకి ఎప్పుడూ రాకూడదు?

జవాబు:- ఆత్మ సాక్షాత్కారము జరిగి, మెరుస్తున్న కాంతిని చూసినంతమాత్రాన లాభమేమీ ఉండదు. సాక్షాత్కారము వలన లేక తండ్రి దృష్టి పడడం వలన పాపాలు అంతమవుతాయని లేక ముక్తి లభిస్తుందని కాదు. అలా కాదు. అలా జరిగితే ఇంకా ఎక్కువ మోసపోతారు. స్మృతి చేసే కృషి చేయండి, కష్టపడడం ద్వారానే కర్మాతీత అవస్థ ఏర్పడుతుంది. తండ్రి దృష్టి ఇచ్చినట్లయితే మీరు పావనంగా అయిపోతారని కాదు. ఇందులో కష్టపడాలి.

ఓం శాంతి. ఆత్మిక తండ్రి కూర్చొని ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తారు, చదివిస్తారు, యోగము నేర్పిస్తారు. యోగము ఏమంత పెద్ద విషయము కాదు. పిల్లలు చదువుకునేటప్పుడు - మమ్మల్ని తన సమానంగా తయారుచేయడానికి ఫలానా టీచర్ చదివిస్తున్నారు అని వారి యోగము తప్పకుండా టీచర్ తో ఉంటుంది. లక్ష్యము-ఉద్దేశ్యము అయితే ఉంటుంది. ఫలానా తరగతిలో చదువుతున్నాము అని భావిస్తారు. ఇందులో - నాతో యోగము జోడించండి అని టీచర్ చెప్పవలసిన పని ఉండదు. ఆటోమేటిక్ గా చదివించేవారితో యోగము ఉంటుంది. రోజంతా చదివించరు కదా. ఆ చదువును జన్మజన్మాంతరాలు చదువుతూ వచ్చారు. అది అభ్యాసమైపోతుంది. ఇక్కడ మీది పూర్తిగా కొత్త అభ్యాసము. వీరు దేహధారీ టీచర్ కాదు. వీరు విదేహీ టీచర్. వీరు ప్రతి 5,000 సంవత్సరాల తర్వాత మిమ్మల్ని కలుసుకుంటారు. వీరు స్వయం అంటారు - నేను మీ దేహధారీ టీచర్ ను కాను, అందుకే ఈ స్మృతి నిలువదు. స్వయాన్ని ఆత్మగా భావించవలసి ఉంటుంది, మనల్ని టీచర్ అయిన పరమపిత పరమాత్మ చదివిస్తున్నారు. ఎప్పటివరకైతే పరీక్ష పాసవ్వరో, అప్పటివరకూ టీచర్ ను తప్పకుండా స్మృతి చేయాలి. స్మృతి చేస్తూ-చేస్తూ పరీక్ష పాసైపోతారు, అప్పుడిక ఇంటికి వెళ్ళిపోతారు. పరీక్ష పూర్తవ్వడంతోనే డ్రామా సమాప్తమైపోతుంది. మన ఆత్మలో 84 జన్మల పాత్ర నిండి ఉందని, దానిని మనం అభినయించాలని పిల్లలైన మీకు తెలుసు. అది కూడా ఇప్పుడే తెలుసు. చివరిలో అక్కడ ఈ స్మృతి ఉండదు. ఇక్కడ మీకు మొత్తం జ్ఞానమంతా లభిస్తుంది. టీచరే కూర్చొని మొత్తం జ్ఞానమంతటినీ పిల్లలకు అర్థం చేయిస్తారు, దానిని అర్థం చేసుకుంటూ ఉండాలి మరియు స్మృతిలో కూడా తప్పకుండా ఉండాలి. ఘడియ-ఘడియా తండ్రి చెప్తున్నారు - మన్మనాభవ. మన్మనాభవ అర్థము కూడా ఉంది. ఈ పదం సరైనది అని పిల్లలు భావిస్తారు. తండ్రి స్వయంగా చెప్తున్నారు - నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి, ఇందులో సమయమైతే పడుతుంది. మిమ్మల్ని మీరు చెక్ చేసుకోవాలి. ఏ విధంగా చదువులో హిస్టరీ, మ్యాథమెటిక్స్, సైన్సు మొదలైనవి ఉంటాయో మరియు విద్యార్థులు తాము ఎంతవరకూ పాస్ అవుతారు అనేది అర్థం చేసుకోగలరో, అలా పిల్లలైన మీ బుద్ధిలో, మేము ఇన్ని-ఇన్ని మార్కులతో పాస్ అవుతాము అని ఉంది. స్వయాన్ని చూసుకోవాలి - నేను బాబానైతే మర్చిపోవడం లేదు కదా. ఎంతోమంది వ్రాస్తారు - బాబా, మాయ ఘడియ-ఘడియ మరిపింపజేస్తుంది. ఎన్నో మాయ తుఫానులు వస్తాయి, వికల్పాలు వస్తాయి. అర్థం చేసుకోని కారణంగా ఇలా వ్రాస్తారు - బాబా, దీని వలన పాపమైతే అంటుకోదు కదా? ఇటువంటి సంకల్ప, వికల్పాలు వస్తాయి, చూసినప్పుడు ఇలా చేయాలి అని ఆలోచన వస్తుంది, దీని వలన పాపమైతే అంటుకోదు కదా? బాబా అంటారు - లేదు, ఎప్పుడైతే కర్మేంద్రియాలతో వికర్మలు చేస్తారో అప్పుడు అది పాపమవుతుంది.

బాబా పదే-పదే అర్థం చేయిస్తూ ఉంటారు, పిల్లలకు జ్ఞానమైతే ఉంది, విష్ణువుకు మరియు శ్రీకృష్ణునికి స్వదర్శన చక్రాన్ని ఎందుకు చూపించారు అనేది కూడా తెలుసు. అకాసురుడిని, బకాసురుడిని హతమార్చినట్లుగా చూపిస్తారు. నిజానికి హతమార్చే విషయమేమీ లేదు. ఇక్కడ ఇది తమ పాపాలను అంతం చేసుకునే విషయము. శివబాబాను కూడా స్వదర్శన చక్రధారి అని అంటారు కదా. వారికి మొత్తం చక్రమంతటి జ్ఞానమూ ఉంది. ఈ సృష్టి చక్రము ఎలా తిరుగుతుంది అన్న జ్ఞానము ఆత్మకు తండ్రి ద్వారా లభించింది. స్వదర్శన చక్రాన్ని ధారణ చేసి తమ పాపాలను భస్మం చేసుకోవాలి. జ్ఞానాన్ని ధారణ చేసి తండ్రిని స్మృతి చేయండి. తండ్రిని స్మృతి చేయడం ద్వారానే వికర్మలు వినాశనమవుతాయి. ప్రతి ఒక్కరూ తమ కొరకు తాము కష్టపడవలసి ఉంటుంది. అంతేకానీ వీరి పాపాలు అంతమైపోవాలి అని తండ్రి కూర్చొని దృష్టినైతే ఇవ్వరు. తండ్రి ఈ వృత్తిని చేపట్టరు. ఆ మాటకొస్తే వారు అందరినీ

చూస్తారు. చూడడం ద్వారా లేక జ్ఞానాన్ని ఇవ్వడం ద్వారా వికర్మలు వినాశనమవ్వవు. ఇలా-ఇలా చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి అని తండ్రి కేవలం దారిని చూపిస్తారు. శ్రీమతాన్ని ఇస్తారు. అచ్ఛా! ఒకవేళ తండ్రి వచ్చి ఆత్మగా భావించి చూసినా, దాని వలన మన పాపాలు అంతమవుతాయని కాదు, అలా కాదు. పాపాలు అనేవి స్వయం కృషితో అంతమవుతాయి. తండ్రి కూర్చొని ఈ విధంగా చేస్తే అది ఒక వ్యాపారములా అయిపోతుంది. మీరు ఈ ఈ విధంగా మీ తండ్రిని స్మృతి చేయండి అని తండ్రి అర్థం చేయిస్తారు. తండ్రి శ్రీమతాన్ని ఇస్తారు. కృషి మీకు మీరుగా చేయాలి. ఫలానా సాధు-సన్యాసి యొక్క దృష్టి పడినా చాలు అని చాలామంది భావిస్తారు. కృప, ఆశీర్వాదాలు మొదలైనవి తీసుకుంటూ-తీసుకుంటూ పడిపోతూనే ఉంటారు. వారేమి కృప చూపిస్తారు. వారు తమ బ్రహ్మ మహతత్వమునే తలచుకుంటూ ఉంటారు. తండ్రి అయితే - మీరు ఈ-ఈ విధంగా చేయండి అని స్పష్టముగా దారిని చూపిస్తారు. వివస్త్రగా వచ్చాము, వివస్త్రగా వెళ్ళాలి అని గానం చేస్తారు కూడా. ఈ గాయనము కూడా ఈ సమయానికి చెందినదే. తండ్రి వాక్యాలు మళ్ళీ భక్తిలో ఉపయోగపడతాయి. ఇప్పుడు తండ్రి చెప్తున్నారు - నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయి. తండ్రి అయితే శ్రీమతాన్ని ఇస్తారు. ఇది కూడా డ్రామాలో వారి పాత్ర. దీనినే సహాయము అని కూడా అనవచ్చు. డ్రామా అనుసారంగా శ్రీమతము మహిమ చేయబడింది. తండ్రి మతమును ఇవ్వవలసి ఉంటుంది. స్వయాన్ని ఆత్మగా భావించండి అని అంటారు. అంతేకానీ, వారు సహాయం చేసి కర్మాతీత అవస్థలోకి తీసుకువెళ్తారని కాదు, అలా చేయరు. సమయం పడుతుంది. ఎంతగానో కష్టపడవలసి ఉంటుంది. స్వయాన్ని ఆత్మగా భావించే అభ్యాసమును చాలా బాగా చేయాలి. వాస్తవానికి మాతలకు సమయం ఎంతో లభిస్తుంది. పురుషులకు వ్యాపారాల చింత ఉంటుంది. పిల్లలైన మీరు తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ లాటరీని తీసుకోవాలి, తద్వారా తుప్పు అంతా వదిలిపోతుంది. ఫలానావారు మంచి పురుషార్థులు, చార్ట్ పెడతారు అని అనుభవమవుతుంది. భక్తిలో రెండు, మూడు గంటలు కూడా కూర్చుండిపోతారు. వానప్రస్థములో ఉన్నవారు గురువులు మొదలైనవారిని ఎంతగానో ఆశ్రయిస్తారు. కానీ, ఎంతగానైతే దేవతలను తలచుకుంటారో అంతగా వారిని కూడా తలచుకోరు. వాస్తవానికి దేవతలను స్మృతి చేయవలసిన అవసరం లేదు, అలాగే దేవతలు ఎప్పుడూ నేర్పించరు కూడా.

పిల్లలైన మీ కొరకు ఇది కొత్త విషయమేమీ కాదు. అలాగే ఇక్కడ లక్షల సంవత్సరాల విషయం కూడా ఏమీ లేదు. ఎప్పుడైతే స్థాపన మరియు వినాశన కార్యము జరుగుతుందో, అప్పుడే తండ్రి వస్తారు. ఈ వినాశనమైతే కల్పకల్పమూ జరుగుతుంది అని పిల్లలకు తెలుసు. ఇది కల్పపూర్వము కూడా జరిగింది. 5,000 సంవత్సరాల క్రితం కూడా ఇది జరిగింది అని మీరు వ్రాస్తూ ఉంటారు కూడా. తండ్రి తమను కలుసుకునే దారినేదైతే తెలియజేస్తారో, అది కొత్త విషయమేమీ కాదు. తండ్రి అంటారు, నేను కల్పకల్పమూ వచ్చి దారిని తెలియజేస్తాను. ఇక్కడ మన రాజ్యం స్థాపన అవుతోందని పిల్లలైన మీకు తెలుసు. ఏ దేవతలనైతే పూజిస్తారో వారి రాజ్యం మళ్ళీ స్థాపన అవుతోంది. ఇది 5,000 సంవత్సరాల చక్రము, ఇది తిరుగుతూనే ఉంటుంది. మనుష్యులు తికమకపడిపోతారు. మాయ మతముపై అందరూ నడుస్తున్నారు. రావణుడిని ఎందుకు కాలుస్తారు - దాని అర్థమేమీ తెలియదు. మీ పేరే స్వదర్శన చక్రధారి. లక్ష్యము-ఉద్దేశ్యము ఎదురుగా నిలిచి ఉన్నాయి. బాబాలో ఏ జ్ఞానమైతే ఉందో, దానిని ఆత్మకు ఇచ్చారు. ఎప్పుడైతే డ్రామా చక్రము పూర్తవుతుందో, అప్పుడే తండ్రి వచ్చి జ్ఞానాన్ని ఇస్తారు. తండ్రే వచ్చి ఈ కర్మలను నేర్పిస్తారు. మళ్ళీ వామమార్గములోకి వెళ్ళడం వల్లనే రాత్రి ప్రారంభమవుతుంది. ఇక మనం కిందకు దిగిపోతూనే వస్తాము. సుఖము తగ్గిపోతూ ఉంటుంది. తండ్రి బుద్ధిలో ఉన్నట్లే మొత్తం చక్రమంతా మీ బుద్ధిలో కూడా అచ్చంగా అలాగే ఉంది. ఇకపోతే మీరు పావనంగా అయ్యేందుకు కష్టపడవలసి ఉంటుంది. బాబా, పతితులైన మమ్మల్ని వచ్చి పావనంగా తయారుచేయండి అనే పిలుస్తారు, దీనితో పాటు జ్ఞానం కూడా కావాలి. మనుష్యుల నుండి దేవతలుగా అవ్వాలి. తండ్రి పిల్లలకు రాజయోగాన్ని నేర్పించడానికే వస్తారు. ఇంకెవరికీ నేర్పించడానికి రారు. బాబా, మీరు వచ్చి మమ్మల్ని పావనంగా చేయండి అని పతిత-పావనుడైన తండ్రిని పిలుస్తారు. ఇప్పుడు మీరు పుణ్యాత్ములుగా అవుతున్నారు. ప్రపంచ చరిత్ర, భౌగోళము మళ్ళీ పునరావృతమవుతున్నాయి. ఇవి ఎంతటి గుహ్యమైన విషయాలు. మనుష్యులకు ఆత్మను గురించి, అలాగే పరమాత్మను గురించి తెలియదు. ఆత్మ ఏమిటి, ఏ విధంగా ఉంటుంది, తన పాత్ర ఎలా ఉంటుంది - అదంతా తండ్రే తెలియజేస్తారు. ఇది ఒక అద్భుతము, చిన్నని ఆత్మలో ఏయే పాత్ర నిండి ఉంది. వినడంతోనే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. కొందరికి ఆత్మ సాక్షాత్కారము జరుగుతుంది. ఆత్మ మెరుస్తూ ఉండడం కనిపిస్తుంది. కానీ దాని వలన లాభమేముంది? ఇక్కడైతే యోగాన్ని జోడించాలి. సాక్షాత్కారం జరిగితే ముక్తిని పొందారని, పాపాలు భస్మమైపోయాయని మనుష్యులు భావిస్తారు. అలా భావిస్తే ఇంకా ఎక్కువ మోసపోతారు. తండ్రి అయితే ప్రతి విషయాన్ని అర్థం చేయిస్తూ ఉంటారు. వారు అంటారు, నేను మీకు గుహ్యమైన విషయాలను వినిపిస్తాను. మీ బుద్ధిలో మొత్తం చక్రమంతటి జ్ఞానం ఉంది. ఇక బాబాను, చక్రాన్ని స్మృతి చేయాలి. టీచర్ ను కూడా స్మృతి చేయాలి,

జ్ఞానాన్ని కూడా స్మృతి చేయాలి. స్మృతి చేస్తూ-చేస్తూ డ్రామా అనుసారంగా కర్మాతీత అవస్థను పొందుతారు. ఏ విధముగా వివస్త్రగా వచ్చారో, అదే విధంగా మళ్ళీ వెళ్ళాలి. మీరు దైవీ సంస్కారాలను తీసుకువెళ్తారు. అక్కడ జ్ఞానమేమీ ఉండదు. దీనిని సహజమైన స్మృతి అని అంటారు. యోగము అన్న పదముతో మనుష్యులు తికమకపడతారు. వారు హఠయోగులు. సహజయోగాన్ని అయితే తండ్రి నేర్పిస్తారు. గీతా భగవానుడు సహజయోగాన్ని నేర్పించారని ఇంతకుముందు వినేవారు. కానీ వారి గురించి తెలియదు. 100 శాతం అపార్థం చేసుకున్నారు, దాని వలన మనుష్యులు పతితులుగా ఆయిపోయారు. అనేక మతాలు ఉన్నాయి. ఎవరైతే గృహస్థ వ్యవహారములో ఉంటారో, వారి కొరకే ఈ గీతా శాస్త్రము ఉంది. మీరు ప్రవృత్తి మార్గానికి చెందినవారు. మొదట మీది పవిత్రమైన ప్రవృత్తి మార్గముగా ఉండేది, ఇప్పుడు అపవిత్రముగా అయిపోయింది. ఇప్పుడు మళ్ళీ పవిత్రముగా అవ్వాలి. తండ్రి అయితే సదా పవిత్రమైనవారు. వారు శ్రీమతాన్ని ఇవ్వడానికే వస్తారు.

తండ్రి అంటారు, ఈ సమయంలో అందరూ తమోప్రధానముగా అయిపోయారు. మొదట సతోప్రధానముగా ఉండేవారు. ఏ విధముగా మనం కూడా మొదట సతోప్రధానముగా ఉండేవారము, ఆ తర్వాత తమోప్రధానముగా అయిపోయాము, అలా ఎవరెవరైతే వస్తారో, పోప్, ఫాదర్ మొదలైనవారు, వారంతా మొదట సతోప్రధానముగా ఉంటారు, ఆ తర్వాత ఇంకా వస్తూ-వస్తూ మొత్తం వృక్షమంతా తమోప్రధానముగా అయిపోతుంది. ఇప్పుడు అది శిథిలావస్థలో ఉంది. మేమే సతోప్రధానముగా ఉండేవారము, మళ్ళీ నంబరువారుగా తమోప్రధానముగా అవుతాము, మళ్ళీ సతోప్రధానముగా అవ్వాలి అని పిల్లలైన మీరు భావిస్తారు. డ్రామానుసారంగా, నంబరువారుగానే అలా అవుతూ ఉంటారు. విస్తారమైతే ఎంతో ఉంది. బీజానికి వృక్షము ఎలా వెలువడుతుంది అనేది తెలుసు. ఈ మనుష్య సృష్టి రూపీ వృక్షము యొక్క రహస్యాన్ని తండ్రే తెలియజేస్తారు. తోట యజమాని కూడా వారే కదా. తమ తోట ఎంత బాగుండేదో వారికి తెలుసు. తండ్రికైతే జ్ఞానము ఉంది కదా. ఎంత ఫస్ట్ క్లాస్ ఖుదా యొక్క పుష్పాలతోటగా ఉండేది. ఇప్పుడైతే సైతాన్ తోటలా ఉంది. సైతాన్ అని రావణ రాజ్యాన్ని అంటారు. ఎక్కడికక్కడ మారణహోమాలు జరుగుతున్నాయి. ఇప్పుడు అణుబాంబులు ఏవైతే ఉన్నాయో, వాటిని కూడా సిద్ధం చేసుకొని కూర్చున్నారు. ఇవేమీ దాచి ఉంచుకునే వస్తువులు కావు, వీటి ద్వారా వినాశనం తప్పకుండా జరగనున్నది అని అందరూ భావిస్తారు. ఒకవేళ వినాశనం జరుగకపోతే సత్యయుగము ఎలా వస్తుంది. ఇది పూర్తిగా స్పష్టముగా ఉంది. మహాభారీ మహాభారత యుద్ధము జరిగిందని, పంచ పాండవులు మిగిలారని, వారు కూడా కరిగిపోయి మరణించారని చూపిస్తారు కానీ, అందులో రిజల్ట్ ఏమీ లేదు. ఇది కూడా డ్రామాగా రచింపబడి ఉంది, దీనిని తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. భారత్ నే దోచుకున్నారు, ఇప్పుడు మళ్ళీ రిటర్న్ ఇస్తున్నారు. చివరి వరకూ ఇస్తూనే ఉంటారు. వినాశనంలో అంతా అంతమైపోతుందని కూడా మీకు తెలుసు. మన రాజ్యం ఎప్పుడైతే ఉండేదో, అప్పుడు ఇంకెవ్వరి రాజ్యమూ ఉండేది కాదు. చరిత్ర పునరావృతమవ్వవలసిందే. భారత్ మళ్ళీ స్వర్గముగా అవుతుంది. లక్ష్మీ-నారాయణుల రాజ్యం ఉంటుంది. అక్కడ ఇంకే ఖండము యొక్క పేరు కూడా ఉండదు. ఇప్పుడిది కలియుగ అంతిమము, మళ్ళీ ఈ లక్ష్మీ-నారాయణుల రాజ్యం వస్తుంది. మనం మళ్ళీ ఈ విధంగా అవుతాము. తండ్రి అంటారు, నేను రాజయోగాన్ని నేర్పించేందుకు వచ్చాను. కల్పకల్పమూ అనేక సార్లు మీరు యజమానులుగా అయ్యారు. వీరి రాజధాని మొత్తం విశ్వమంతటిలోనూ ఉండేది. వీరు చాలా తెలివైనవారిగా ఉండేవారు. అక్కడ వారికి మంత్రి మొదలైనవారి నుండి సలహాలు తీసుకోవలసిన అవసరం లేదు. ఇది డ్రామాగా రచింపబడి ఉంది, ఇది మళ్ళీ పునరావృతమవుతుంది. శ్రీకృష్ణుని మందిరాన్ని సుఖధామము అని అంటారు. శివబాబా వచ్చి సుఖధామాన్ని స్థాపన చేస్తారు. క్రైస్తుకు 3,000 సంవత్సరాల క్రితం భారత్ స్వర్గముగా ఉండేదని వారు స్వయం చెప్తారు. మొదట ఒకే ధర్మం ఉండేది, ఆ తర్వాత ఇతర ధర్మాలు వచ్చాయి. బాబా మనకు రాజ్యాధికారాన్ని ఎలా ఇస్తున్నారు అని పిల్లలు ఆశ్చర్యపోవాలి. తండ్రి వచ్చి భక్తి ఫలాన్ని ఇస్తారు. ఇది ఎంత సహజము. కానీ ఎవరైతే కల్పపూర్వము అర్థం చేసుకొని ఉంటారో, వారే మళ్ళీ నంబరువారు పురుషార్థానుసారముగా అర్థం చేసుకుంటారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. స్వదర్శన చక్రాన్ని ధారణ చేసి తమ పాపాలను భస్మం చేసుకోవాలి. కర్మేంద్రియాలతో ఎటువంటి పాప కర్మలూ

జరగకుండా సంభాళించుకోండి. కర్మాతీతులుగా అయ్యేందుకు స్వయం కష్టపడండి.

2. సాక్షాత్కారాల ఆశను ఉంచుకోకూడదు, సాక్షాత్కారాలు పొందడం ద్వారా ముక్తి లభించదు, పాపాలు అంతమవ్వవు, సాక్షాత్కారాల వలన లాభమేమీ లేదు. తండ్రి మరియు జ్ఞానాన్ని స్మృతి చేయడం ద్వారా తుప్పు వదులుతుంది.

వరదానము:- ముఖము ద్వారా సర్వ శ్రేష్ఠ ప్రాప్తుల అనుభవాన్ని చేయించే సర్వ ప్రాప్తి సంపన్న భవ

సంగమయుగములో బ్రాహ్మణ ఆత్మలైన మీకు ''సర్వ ప్రాప్తి సంపన్న భవ'' అన్న వరదానము ఉంది. ఇటువంటి వరదానీ ఆత్మకు కష్టపడవలసిన అవసరము ఉండదు. వీరు ఏదో పొందారు, వీరు ప్రాప్తి స్వరూప ఆత్మలు అని వారి ముఖములోని ప్రకాశమే తెలుపుతుంది. కొంతమంది పిల్లల ముఖాలను చూసి మనుష్యులు ఏమంటారంటే - ఇది ఉన్నతమైన గమ్యము, వీరు చాలా పెద్ద త్యాగము చేసారు అని. అక్కడ త్యాగము కనిపిస్తుంది కానీ భాగ్యము కనిపించదు. ఎప్పుడైతే సర్వ ప్రాప్తుల నషాలో ఉండి మీ భాగ్యాన్ని చూపిస్తారో, అప్పుడు సహజంగానే ఆకర్షితులై వస్తారు.

స్లోగన్:- ఎక్కడైతే ఉల్లాస-ఉత్సాహాలు మరియు ఏకమతము యొక్క సంగఠన ఉంటుందో, అక్కడ సఫలత ఇమిడి ఉంటుంది.